# నక్సలిజం

## పుట్టుక–పరిణామం–పతనం

మోటూరు హనుమంతరావు

ప్రజాశక్తి బుక్‌హౌస్

# నక్సలిజం

## పుట్టుక-పరిణామం-పతనం

మోటూరు హనుమంతరావు

# నక్సలిజం

## పుట్టుక - పరిణామం - పతనం

రచన

మోటూరు హనుమంతరావు

ప్రజాశక్తి బుక్‌హౌస్

*ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర*

*హైదరాబాద్-20. ఫోన్ : 040 - 27660013*

96784

ప్రచురణ సంఖ్య : 1313

ముద్రణ : జనవరి, 2014

వెల : ₹ 80/-

ప్రతులకు

**ప్రజాశక్తి బుక్‌హౌస్**

**ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర**
**హైదరాబాద్-20. ఫోన్ : 040 - 27660013**

బ్రాంచీలు

**హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, ఖమ్మం,**
**హన్మకొండ, నల్గొండ, గుంటూరు, ఒంగోలు, కరీంనగర్**

*ముద్రణ*

**ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్**

website : www.psbh.in

# విషయసూచిక


I. ఉపోద్ఘాతం ........................................................ 7

II. శత్రువుల కులుకులకూ, ఆప్తుల ఆవేదనకూ కారకులైన

తిరుగుబాటుదారులు ................................................ 17

III. ఉగ్రవాదుల దివాళాకోరు రాజకీయాలు ................................ 69

IV. సాహిత్యరంగంలో నక్సలిజం

దిగంబరకవులు చేపట్టింది మార్క్సిజం గాదు ...................... 123

V. తీరుతెన్నులు ......................................................... 145

VI. నరహంతక నక్సలిజం ................................................ 153

VII. విషాద పరిణామాలు చంపడానికి హక్కుగావాలా? ................... 183

# ఉపోద్ఘాతం

నక్సలిజం పుట్టినది మొదలు దానిని గురించి ఇప్పటి వరకు నేను చేసిన రచనలను కొన్నింటిని ఎంచుకొని యీ పుస్తకంలో ప్రచురించడం జరిగింది. అందులో కొన్ని రాజకీయ వ్యాఖ్యల పేరిట రాసినవీ, రాష్ట్ర కమిటీ పేరిట అచ్చయిన రచన ఒకటీ ఉన్నవి. అందుకు ఇది తగిన సమయం అని భావించి ప్రజాశక్తి ప్రచురణాలయం వారు దీనిని ముద్రిస్తున్నారు. నక్సలిజం పుట్టుక, దాని సిద్ధాంతం, విధానం, ఆచరణలు ఏ దశలో ఏ విధంగా వున్నవీ ఈ సంపుటి ద్వారా తెలుస్తుంది. అందుకే దానికి "రాష్ట్రంలో నక్సలిజం పుట్టుక – పరిణామం – పతనం" అని పేరు పెట్టడం జరిగింది.

రాష్ట్ర రాజకీయ రంగంలో నక్సలైట్ల ప్రమాదం తీవ్రతరంగా పరిణమించిందని తర్జన భర్జనలు జరుగుతున్న యీ సందర్భంలో 'పతనం' అనడం ఎంతవరకు సబబు అన్న సందేహం కొందరికి కలగడం కద్దు. కాని ఒక సందర్భంలో ఉద్రిక్తంగా వున్నంత మాత్రాన ఏదీ అభ్యుదయకరం కాజాలదు. అందులోనూ చైనా విప్లవమంతటిదన్నంత మోతతో ప్రారంభమైన నక్సలిజం కొన్ని గ్రూపుల అరాచక చర్యలకు దిగజారడం, దాని పతనాన్ని తప్ప ఉజ్వల భవిష్యత్తును సూచించదు.

మహత్తర మానవ విముక్తిదాయకమూ, వర్గ విప్లవ సిద్ధాంతమూ అయిన మార్క్సిజం – లెనినిజాన్ని వ్యక్తిగత హింసావాదానికి దిగజార్చడమే తప్పు కాగా దానినే మార్క్సిజం – లెనినిజం అనడం ఆ మహత్తర సిద్ధాంతానికి మరీ అపచారం. అందుకే నక్సలిజం మార్క్సిజం గాదు, దానికీ దీనికి హస్తిమశకాంతం అగాధం ఉన్నది.

తుపాకీ గొట్టం నుండి రాజకీయాధికారం, విప్లవ సేన, విప్లవ పార్టీ పుట్టుకొస్తాయని ఆశించిన నక్సలిజానికి ఆ ఈ నినాదాన్ని రెండు దశాబ్దాలుగా మ్రోగించినా అధికారం దక్కలేదు. విప్లవసేన ఏర్పడలేదు. విప్లవ పార్టీ అసలే లేదు. అదివరకున్న పార్టీ కూడా ఛిన్నాభిన్నమై, అనేక గుంపులుగా చీలింది. ఆ గ్రూపులు తలా కొన్ని సాయుధ దళాలను ఏర్పరచుకొని అరాచకత్వాన్ని అమలు జరుపుతున్నాయి. ఆ విధంగా తుపాకీ గొట్టం ద్వారా ఉత్పన్నమైనది అరాచకత్వం మాత్రమే.

పెట్టుబడిదారీ దోపిడీ విధానాల వల్ల ఉత్పన్నమైన సంక్షోభాలు పరాకాష్టకు వచ్చిన ఫలితంగా దశదిశలా అరాచకత్వాలు ప్రబలాయి. మన దేశంలోనూ, దేశం చుట్టుపట్లా అనేక విధాల అవి వెర్రితలలు వేశాయి. శ్రీలంకలో జాతి వైషమ్య హత్యలు, పంజాబులో ఖలిస్తాన్ వాదుల హత్యాకాండ, కాశ్మీర్‌లో మతోన్మాదుల హింసాకాండ, అస్సాంలో ఉల్ఫా, బోడోలాండ్ కిరాతక చర్యలు, బెంగాల్లో గూర్ఖాలాండ్ విధ్వంసం వంటిదే ఆంధ్రప్రదేశ్‌లో నక్సలిజం కూడా. ఇవన్నీ సమాజంలో గల అసంతృప్తిని వర్గ చైతన్యం వైపుగాక ప్రక్కదారులకు మళ్ళించే అరాచకశక్తులు మాత్రమే.

ఇతర వేర్పాటు శక్తులు జాతి వైషమ్యాలను ఆధారం చేసుకుంటూంటే, ఇక్కడ నక్సలిజం వామపక్ష నినాదాలు ఇస్తున్నది. అంతమాత్రాన అది వామపక్షం కాబోదు. మన రాష్ట్రంలో గల వామపక్ష చరిత్రనూ, వాతావరణాన్ని బట్టి ఇక్కడి అరాచక శక్తులు అటువంటి నినాదాలిస్తున్నాయి తప్ప, అంతకు వేరుగాదు.

నిజానికి గత 20 సంవత్సరాల జీవితంలో నక్సలిజం అన్ని అరాచక ఉద్యమాలనూ, వేర్పాటు వాదాలను బలపరుస్తూనే వచ్చింది. కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర సమైక్యతకు చిచ్చుబెట్టారు. అప్పుడు శ్రీ చెన్నారెడ్డి నాయకత్వాన జై తెలంగాణా ఉద్యమం బయలుదేరగా, ఇతర కాంగ్రెస్ నాయకులు అందుకు ప్రతిగా జై ఆంధ్రా ఉద్యమాన్ని రెచ్చగొట్టారు. నక్సలైట్లు వాటినే విప్లవోద్యమాలుగా చిత్రించి జనాన్ని ఎటువారినటు రగుల్కొల్పారు. ఆదిలో మిజోరాం నాగాలాండ్‌ల సాయుధ ఘర్షణల నుండి భానోదయం కలుగుతుందనీ ఆశించారు. ఆ తర్వాత అస్సాం వేర్పాటువాద విచ్ఛిన్నానికి స్వాగతం పలికారు. తన అవకాశవాద రాజకీయ ఎత్తుగడలుగా కాంగీయేతర ప్రభుత్వాలకు

చిచ్చుపెట్టేందుకు కాంగీ నాయకత్వం మొదట బింద్రన్‌వాలేకు ఊతమిచ్చింది. గూర్ఖాలాండ్ ఉద్యమకారులకు కేంద్ర ప్రభుత్వ గూఢచారి శాఖలు ఆయుధాలు సప్లై చేశాయి. త్రిపుర వామపక్ష ప్రభుత్వాన్ని కూలదోసేందుకు రాజీవ్‌గాంధీ టి.ఎన్.వి. విచ్ఛిన్నకారులను ప్రయోగించారు. దేశ సమగ్రతకు చిచ్చుపెట్టే యీ అరాచక వేర్పాటు ఉద్యమాలన్నింటిని విప్లవ వెల్లువలనుగా చిత్రించి నక్సలైట్లు బలపరిచారు. కాంగీ ఒకవైపు నుండి, నక్సలైట్లు మరొకవైపు నుండి కాంగీయేతర వామపక్ష, ప్రజాస్వామిక ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాలను కూలదోయడానికే పడరాని పాట్లూ పడ్డట్లు యీ వాస్తవాలు విదితం చేస్తున్నాయి. ఇందుకు తోడు ఇటీవల కాశ్మీర్‌ను దేశం నుండి విడగొట్టే వేర్పాటు తీర్మానాన్ని వరంగల్లు రైతు కూలి బహిరంగసభలో నక్సలైట్లు చేశారు.

ఇక్కడ తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా చెలరేగిన నక్సలైట్లను ఆంధ్రప్రదేశ్‌లో పలుసార్లు పర్యటించిన రాజీవ్‌గాంధీ ఏనాడూ ఖండించలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ అరాచక చర్యలను అరికట్టేందుకు కోరిన సహాయాన్ని అందించడానికి రాజీవ్ ప్రభుత్వం నిరాకరించింది.

కాంగీ, నక్సలైట్ల రెండు పక్షాల మధ్య ఏర్పడిన సుహృద్భావం ఎన్నికల్లో కాంగీకి ఓట్ల పంటగా తోడైంది. పీపుల్స్‌వార్ గ్రూప్ నామకా ఎన్నికల బాయికాట్‌కి నినాదమిచ్చి, ఆచరణలో తాను భయభ్రాంతుల్ని చేయగల ప్రాంతాలన్నింటా కాంగీకి ఓటు చేయించిన ఉదంతం పత్రికల కెక్కింది. ఆ విధంగా దాదాపు 40 నియోజకవర్గాలలో చెన్నారెడ్డి లాభం పొందారు.

అనేక అరాచకశక్తుల పుణ్యమా అంటూ పదేళ్ళకు మళ్ళీ ముఖ్యమంత్రి అయిన మర్రి చెన్నారెడ్డి అందుకు ప్రతిఫలంగా నక్సలైట్ల స్వైరవిహారానికి స్వాగతం పలికారు. 1989లో నక్సలైట్లు ప్రతిపక్షాల మీద, ముఖ్యంగా సిపిఐ(ఎం) మీద, ప్రజా ఉద్యమాల మీద, వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాలలో కాంగీయులతో కలిసి దాడులు సాగిస్తున్న ఘటనలు అనేకం తెలుస్తున్నాయి. ఇందులో కొన్నింటిని చివరి అధ్యాయంలో పేర్కొన్నాను.

కాంగీ తన అవకాశవాద ఎత్తుగడలలో నక్సలైట్లను పాచికలుగా ప్రయోగించింది. ఫలితంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం స్థానంలో రాజకీయ హత్యలు, దోపిడీలు, దాడులు,

దండనాయుధ మధ్యవర్తిత్వాలు, బలప్రయోగంతో డబ్బు దండుకోవడం వంటి అరాచకం, ఆటవిక పరిపాలన సాగుతున్నాయి.

అయినా 1988, 89 సంవత్సరాల కంటే, చెన్నారెడ్డి ప్రభుత్వ పరిపాలనలో 11 మాసాల్లోనే నక్సలైట్ల నేరాలు పెద్ద ఎత్తున పెరిగాయి. వాళ్ళ హింసాపూరిత నేరాల సంఖ్య 1989లో 468 కాగా 1990 మొదటి 11 మాసాల్లోనూ అవి 825 వరకు పెరిగాయి. 89లో వాళ్ళు చేసిన హత్యలు 110 కాగా తర్వాత కాలంలో అవి 180కి పెరిగాయి. ఇందులో తమలో తాము చంపుకున్నవీ, "ప్రజా కోర్టుల"పేరిట శిక్షలు వేసి చంపినవీ 40 దాకా వున్నాయి. అంతకుముందు ఏటేటా ఎన్‌కౌంటర్లలో చనిపోయినవారి సంఖ్య 50 కాగా చెన్నారెడ్డి కాలంలో అవి 22గా వున్నాయి. ఈ కాలంలోనే నక్సలైట్లు, 75 మంది ప్రభుత్వోద్యోగులతో సహా 215 మందిని కిడ్నాప్ చేశారు. అటువంటి చర్యల ద్వారా చెన్నారెడ్డి ప్రభుత్వం ఏర్పడిన కొత్తలోనే నేరాలకు, ఘోరాలకు నిర్బంధించబడిన 135 మందిని నక్సలైట్లు విడిపించుకోగలిగారు.

'న్యూస్‌టుడే' సేకరించిన సమాచారం ప్రకారం, నక్సలైట్లు ఆయుధం పట్టిన నాటి నుండీ ఆంధ్రప్రదేశ్‌లో 850 మందిని వ్యక్తిగతంగా హతమార్చారు. 350 బందిపోటు దొమ్మీలు, 4,600 ఇతర నేరాలూ జరిపారు. దాదాపు 600 "ఎన్‌కౌంటర్లు" జరగ్గా 450 మంది నక్సలైట్లూ, 75 మంది పోలీసులూ వాటిలో బలైనారు.

ఏ దశలో ఏ పోరాటాల ద్వారా భూపంపకం సాధ్యపడేది, కష్టజీవుల పరిపాలనా శక్తి పెంపొందేదీ పరిశీలించవలసిన విషయం. మార్క్సిస్టుపార్టీ పార్లమెంటరీ, పార్లమెంటేతర కార్యక్రమాలను జోడించి పోరాడటం ద్వారా గత పాతిక సంవత్సరాల్లో పశ్చిమబెంగాల్, కేరళ, త్రిపుర వంటి రాష్ట్రాలలో దఫదఫాలుగా కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ఐక్య సంఘటన ప్రభుత్వాలను, వామపక్ష ప్రభుత్వాలను నెలకొల్పుకోగలిగింది. ఆ పోరాటంలో పదే పదే నిలదొక్కుకొని అనేక సాధారణ ఎన్నికల్లో విజయాలు సాధించింది. తద్వారా ఆయా రాష్ట్రాలలో పీడిత ప్రజలకు అనేక విధాల వేతనాలలో, భూపంపకంలో, గ్రామ పరిపాలనలో ప్రత్యేక ప్రయోజనాలు కలిగించింది. ముఖ్యంగా పశ్చిమబెంగాల్‌లో గత మూడు ఎన్నికలలోన మార్క్సిస్టు పార్టీ ఆధ్వర్యాన వామపక్ష ప్రభుత్వం విజయం పొంది

కొనసాగడానికి కష్టజీవులలో అది ఏర్పరచుకున్న సుస్థిరమైన పలుకుబడే కారణం. పంచిన 13 లక్షల ఎకరాలు స్థిరంగా సాగుదార్ల స్వాధీనంలో వున్నది. ఫలితంగా భూ సంబంధాలలో పెద్ద మార్పు వచ్చింది. దేశం మొత్తం మీద భూమిగలవారిలో 75 శాతంగా వున్న 5 ఎకరాలలోపు వారి చేతిలో వున్న భూమి 22.6 శాతం మాత్రమే కాగా పశ్చిమ బెంగాల్‌లో ఆ 75 శాతం చేతికి 65 శాతం భూమి వచ్చింది. అదీగాక 13 లక్షల మంది కౌలుదార్లు సాగుచేస్తున్న భూమిపై వారికి జిరాయితీ హక్కు ఏర్పడ్డది. గ్రామీణ పేదలకు కనీస రేటు అమలు జరుగుతోంది. గ్రామ పంచాయతీలు పేదల ప్రతినిధుల చేతుల్లోనే వున్నవి. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతానికి ఇచ్చే సహాయంలో దాదాపు సగభాగం పంచాయతీల ద్వారా ప్రత్యక్షంగా ప్రజలకు అందుతోంది. కార్మికుల హక్కులకు రక్షక, నిరుద్యోగులకు భృతి లభిస్తున్నాయి. ఈ దశలో పశ్చిమ బెంగాల్, కేరళ, త్రిపుర పీడిత ప్రజల పోరాటాల విషయాలు దేశంలోనే కష్టజీవులకు ఆదర్శప్రాయంగా వున్నవి.

కాగా నక్సలిజం సాధించినదేమిటి? అది పుట్టిన నక్సల్‌బరీలో గాని, మొత్తం పశ్చిమ బెంగాల్‌లో గాని మిగిలినవి దాని జ్ఞాపకాలు మాత్రమే. కేరళలోనూ అంతే. ఆంధ్రప్రదేశ్‌లో పురోగమిస్తున్న మార్క్సిస్టు పార్టీని, ప్రజా ఉద్యమాలను విచ్ఛిన్నం చేసి, నక్సలిజమే విప్లవమని భ్రమించిన కొందరు ఆ మార్గం చేపట్టారు. శ్రీకాకుళం, వరంగల్ గిరిజనోద్యమాలను విచ్ఛిన్నం చేసి సాయుధ పోరాటం ప్రారంభించారు. ఆ అవకాశాన్ని తీసుకొని వెంగళరావు ప్రభుత్వం – ఆ దశలో నక్సలిజమే నిజమైన విప్లవం అని నమ్మి దారితప్పిన యువతీ యువకులను వందల కొలదిగా దొంగ “ఎన్‌కౌంటర్ల” ద్వారా బలిగొన్నది. ఆ క్రూర నిర్బంధ విధానానికి వ్యతిరేకంగా కామ్రేడ్ సుందరయ్యగారి నాయకత్వాన సిపిఐ(ఎం) ఇతరులను కలుపుకొని గొప్ప పౌరసత్వ హక్కుల ఉద్యమాన్ని ప్రారంభించాం. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి భార్గవ కమిషన్ ఏర్పాటుకు కృషి చేశాం. 1978 ఎన్నికలముందు కూడా గత అనుభవాన్నంతటిని నక్సలైట్ల దృష్టికి తెచ్చి జాతీయ రాజకీయ స్రవంతిలో భాగంగా ఎన్నికల్లో పాల్గొనమని విజ్ఞప్తి చేశాం.

కాని అప్పటికి నిజమైన విప్లవం తమదేనని భావించి పోరాడిన వారు హతులైనారు. కొంతమంది ప్రభుత్వానికి సరండరై రకరకాలుగా దిగజారారు. కొద్దిమంది

తాము పట్టింది పొరపాటు పంథా అని గుర్తించి మళ్ళీ మార్క్సిస్టు పార్టీ వైపు మొగ్గారు. కాగా మిగిలినవారు అరాచక శక్తులపాలై వర్గ పోరాటాన్ని విడిచి రాజకీయ హత్యలకూ, భూస్వామ్య ముటాలకు కిరాయి హంతకులుగా పనిచేయడానికి దిగజారారు. దోపిడీలకు, గృహ దహనాలకు, బస్సుల విధ్వంసానికి, అమాయకులను, ప్రజాప్రతినిధులను కిడ్నాప్ చేసి భయానక వాతావరణాన్ని సృష్టించడానికి తయారైనారు. గిరిజనోద్యమ నిర్వహణ బదులు సాయుధ దళాల ద్వారా గిరిజనులను హడలగొట్టి తీర్పులు చెప్పే దండనాధులుగా మారారు. "విప్లవకారులను తుపాకీ గాదు కంట్రోలు చేయవలసింది, విప్లవకారులే తుపాకీని కంట్రోలు చేయాలన్న" మావో సూక్తి నక్సలైట్ల పట్ల తలక్రిందులైంది. కాగా ప్రపంచంలో ఏ వర్గ విప్లవమూ యీ పద్ధతుల్లో జయప్రదం కాలేదు. ఇటువంటి వ్యక్తిగత హింసావాదాన్ని చేపట్టిన మలయా ఉద్యమం సైతం సర్వనాశనమైంది. మార్క్సిస్టు మహోపాధ్యాయులెవ్వరూ ఏనాడూ ఇటువంటి (నక్సలైటు) మార్గాన్ని ప్రబోధించనూ లేదు. అనుమతించనూ లేదు.

నక్సలైటు దళాలకు నికరమైన విముక్తి ప్రాంతం గాని, పరిపాలన గాని ఎక్కడా లేదు. అందుకనే వారు పంచామని చెప్పుకొనే భూములు నికరంగా నిలబడి సాగు చేసుకొని అనుభవించగల అవకాశం ఏ పేదలకూ, గిరిజనులకూ దక్కకుండా పోయింది. అది ప్రజల చైతన్యాన్ననుసరించిన పోరాటం గానందునే నక్సలైట్లు ఎక్కిన చిటారుకొమ్మ విరిగి నేలకూలింది.

మార్క్సిస్టు అంతర్జాతీయ అవగాహనకు నక్సలైట్లు ఏనాడో దూరమయ్యారు. "ప్రపంచ కార్మికులారా ఏకంకండు" అన్న అంతర్జాతీయత వీరిలో కూలిపోయింది. సోషలిస్టు దేశాల్లో గల ప్రజలతో సౌహార్దత అన్న భావం నశించి, ఆ దేశాల్లోని నాయకుల తప్పొప్పులను బట్టి ఆ దేశాల సోషలిస్టు వ్యవస్థలనే ఖండించేందుకు దిగజారారు. సోవియట్ యూనియన్‌లో రివిజనిస్టు నాయకత్వం వచ్చింది గనుక ఆ దేశ వ్యవస్థనే సాంఘిక సామ్రాజ్యవాదంగా చిత్రించారు. ఆ విధంగా సామ్రాజ్యవాదాన్ని, సోషలిజాన్ని ఒకే గాటను గట్టి ప్రత్యేకంగా అమెరికన్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాన్నీ సాధారణ సామ్రాజ్యవాద

వ్యతిరేక పోరాటాన్ని దిగజార్చేందుకు ప్రయత్నించారు. మావో గాడి తప్పిన చివరి దశలో ఆయన వారసుడుగా లిన్‌పియావ్ ప్రపంచమంతటికి చైనా దీర్ఘకాల సాయుధ రైతాంగ పోరాట ప్రజాయుద్ధమే శరణ్యం అని చెప్పిన తప్పుడు మార్గాన్ని చేపట్టారు. మన దేశ కాల పరిస్థితులకు యాంత్రికంగా యీ పంథాను అన్వయించి విప్లవ వర్గ పోరాటంపై ప్రజలకు విశ్వాసాన్నే పోగొట్టడానికి ప్రయత్నించారు. చివరకు ఆ లిన్‌పియావె విద్రోహిగా పతనమైనాడు. అతని పంథా తెచ్చిన అనర్ధకాలను ఖండించి చైనా సోషలిజాన్ని సంరక్షించుకున్నది. అయినా నక్సలైట్లలో కొందరు ఆ లిన్‌పియావ్‌నే పట్టుకు వేళ్ళాడుతున్నారు. ఒకటి రెండు నక్సలైటు గ్రూపులు మినహా మిగతా అన్ని గ్రూపులు ఇప్పుడు చైనానే రివిజనిస్టు అని దుయ్యబడుతున్నాయి. ఈ ప్రాతిపదికపైనే, ఇటీవల తూర్పు యూరప్ దేశాల్లోనూ, సోవియట్ యూనియన్‌లోనూ వచ్చిన పరిణామాలను ఆధారం చేసుకొని అసలు సోసలిజం ఎక్కడా లేదన్న నైరాశ్యాన్ని ప్రబోధిస్తున్నారు.

భారతదేశ విప్లవ భవిష్యత్‌ని గురించి సరైన అవగాహన లేని రాజకీయ పతనం నక్సలైట్లది. బడా బూర్జువా నాయకత్వాన ఉన్న బూర్జువా భూస్వామిక పరిపాలనను త్రోసిపుచ్చి జనతా ప్రజాస్వామిక విప్లవ పంథా చేపట్టాలన్నది వీరి ఆలోచన గాదు. సోషలిస్టు దేశాల ఉనికి పుణ్యమా అంటూ యీ పరిపాలకులు స్వాతంత్ర్యాన్ని కాపాడుకుంటూనే అధికారాన్ని చెలామణి చేసుకుంటున్నారన్న వాస్తవం వీరి తలకెక్కదు కనుక ఈ దేశాన్ని ఇంకా బానిస దేశంగానే చిత్రించి, గమ్యంలేని గాలిలో యుద్ధం చేయడం వీరి రాజకీయ పంథా అయిపోయింది.

జనతా ప్రజాస్వామిక విప్లవ సంఘటనల ద్వారా దేశం సోషలిజానికి పయనించాలి. బడా బూర్జువా నాయకత్వాన నడుస్తున్న, సామ్రాజ్యవాదులతో మిలాఖత్ అవుతున్న బూర్జువా భూస్వామిక పరిపాలనకు వ్యతిరేకంగా నికరమైన పోరాటాన్ని కమ్యూనిస్టులం సాగించాలి. అందుకు నాందిగా కాంగ్రెస్ ఏకపార్టీ గుత్తాధిపత్యాన్ని బ్రద్దలు కొట్టాలి. దానికొరకు బూర్జువా ప్రతిపక్ష పార్టీలతో సహా లౌకిక ప్రజాస్వామిక శక్తులతో కలిసి మాత్రమే ఈ దశలో కమ్యూనిస్టులం ఆ కర్తవ్యాన్ని నిర్వహించగలం. ప్రజలకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో నమ్మకం వున్నంత కాలం ఆ మార్గం ద్వారానే ఈ

పోరాటాన్ని పార్లమెంటేతర ప్రజా ఉద్యమాల పూనికతో కొనసాగించడం అవసరం. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆ నికరమైన విప్లవ గమ్యంతో ఈ దశలో వామపక్ష, ప్రజాస్వామిక ఐక్య సంఘటనా ప్రత్యామ్నాయ మార్గాన పురోగమిస్తున్నది. ఇందిరాగాంధీ నిరంకుశ పాలనను గాని, రాజీవ్‌గాంధీ నిరంకుశ పాలనను గాని ఓడించడంలో మార్క్సిస్టు పార్టీ అనుసరించిన ఆ పంథాయే జయప్రదం అయింది.

నక్సలిజం పుట్టింది కాంగ్రెస్ గుత్తాధిపత్యాన్ని బద్దలు గొట్టడానికి కాదు. ఆ ప్రయత్నంలో వున్న ఐక్య సంఘటన ప్రభుత్వాలను కూలగొట్టడానికే. 1967లో పశ్చిమ బెంగాల్‌లో పుట్టి, కేరళలో ప్రవేశించి చేసిన ప్రయత్నమిదే. ఆ తర్వాత పశ్చిమ బెంగాల్ ఇందిరాగాంధీ అర్ధఫాసిస్టు దాడికి గురైంది. ఆ రోజుల్లో సిద్ధార్థ శంకర్‌రాయ్ ముఖ్యమంత్రిగా ఛాత్ర పరిషత్తునూ, నక్సలైట్లనూ ప్రయోగించి 1100 మంది మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలను హతమార్చడం జరిగింది. ఆ విధంగా కాంగ్రెస్ కిరాతక పాలకులకు నక్సలైట్లు తోడ్పడ్డారు. వీరు ఎన్నికల బాయికాట్ నినాదాన్ని ఎక్కుపెట్టినది పైన చెప్పిన గమ్యంతోనే. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా గాదు. వామపక్షాలనూ, ప్రతిపక్షాలనూ ఓడించడానికే. ఇందులో కొందరు ఎన్నికల్లో పాల్గొన్నా ఆచరణలో చేసిన పని కాంగ్రెస్‌కు తోడ్పడటమే అయింది.

నక్సలిజం గాని, కాంగీ గాని పచ్చి అవకాశవాదంగా సన్నిహితులవ్వడానికి వామపక్ష ప్రజాస్వామిక శక్తులను దెబ్బతీయడమన్న ఉమ్మడి కర్తవ్యమే కారణం. ఎన్నికల బాయికాట్ అన్న, ఏ బూర్జువా పార్టీ అయినా ఒకటేనన్న తీవ్రవాద పదజాలం వెనక గల సారాంశమూ అదే. ఆంధ్రప్రదేశ్‌లో అరాచక శక్తులను కాంగీ ప్రభుత్వం ఉపయోగించుకుంటున్న తీరు అదే.

నక్సలిజం 1967లో మార్క్సిజం నుండి వైదొలగిన పెడధోరణిగా పుట్టింది. ఇప్పటికది అరాచకవాదంగా దిగజారింది. అది అనేక గ్రూపులుగా చీలింది. విధానాలపై ఆ గ్రూపుల్లో అనేక వివాదాలు చెలరేగుతూ వచ్చాయి. అయినా ప్రాథమికంగా అవేవీ మార్క్సిజం – లెనినిజం పంథాకు రాలేదు. మిగతా అన్ని గ్రూపులకూ భిన్నంగా బీహారులో వున్న సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ గ్రూపు కొంతమార్పుగా వ్యవహరిస్తోంది. ఆ గ్రూపు

1983 నుండి ఇండియన్ పీపుల్స్ ఫ్రంట్‌ను ఏర్పరచుకొని, ఎన్నికల్లో పాల్గొంటూ పార్లమెంటరీ పంథాను అనుసరిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఆ మాత్రంగానైనా నికరమైన పంథాకు వచ్చిన గ్రూపు ఏదీ కనిపించదు. పుల్లారెడ్డి, పైలా వాసుదేవరావు గ్రూపులకు చెరొక శాసనసభ్యుడూ వున్నా గ్రూపులుగా అవేవీ ఇంతవరకు వ్యక్తిగత హింసావాదాన్ని గాని, సాయుధ పోరాట మార్గాన్ని గాని విడిచిపెట్టలేదు సరికదా కొనసాగిస్తున్నాయి. అన్ని గ్రూపుల్లోకి పెద్దదిగా వున్న పీపుల్స్‌వార్ గ్రూప్ ఆచరణలో ఏమి చేసినా ఎన్నికల బాయ్‌కాట్ నినాదాన్ని విడిచి పెట్టలేదు. పైగా యీ గ్రూపు కిరాతక హత్యాకాండకూ, దుర్మార్గమైన కిడ్నాప్ చర్యలనూ కొనసాగిస్తూ వున్నది. ఒకవైపు కాంగీ భూస్వాములతో కుమ్మక్కవుతూ మరోవైపు సామాన్య మధ్యతరగతి, ధనిక రైతు భూములనూ కూడా పంచుతున్నట్లు ప్రకటిస్తున్నది. సిపిఐ(ఎం) కార్యకర్తలు ఇదివరకే పేదలకు పంచిన భూములను కూడా పేదల నుండి లాక్కొనడానికి ప్రయత్నించిన సందర్భాలు కూడా మహబూబ్ నగర్, వరంగల్ జిల్లాల్లో వున్నాయి. ఆ సందర్భంగా సిపిఐ(ఎం) కార్యకర్తలను హత్య చేసిన, చేయడానికి ప్రయత్నించిన, చిత్రహింసలకు గురిచేసి, స్త్రీలపై అత్యాచారం జరిపిన ఘటనలు కూడా వున్నాయి.

ఇటీవలనే వరంగల్‌లో ఒక గ్రూపు మిత్రవర్గాల భూములను పంచడం తప్పు అని ఖండించింది. మాదాల నారాయణస్వామి గ్రూపు వ్యక్తిగత హింసావాదానికీ మార్క్సిజానికి సంబంధం లేదని ఖండించింది. అలాగే నాగభూషణ్ పట్నాయక్ ఇండియన్ పీపుల్స్ ఫ్రంట్ తరఫున వ్యవహరిస్తున్నట్లు ప్రకటించుకుంటూ వ్యక్తిగత హింసావాదాన్నీ, కిడ్నాప్‌లనూ వ్యతిరేకించాడు. ఆయుధాలు చేతబట్టి ప్రజల పౌరసత్వ హక్కులను కాలరాస్తూ రాజకీయ హత్యాకాండను నక్సలైటు గ్రూపులు కొనసాగిస్తున్నా పల్లెత్తు పదజాలంతో నక్సలైట్ పౌర సంఘాలేవీ ఖండించలేదు. వాటన్నింటినీ ప్రతిహింస క్రింద జమకట్టాయి. ఇటీవల కిడ్నాప్, అత్యాచారాలు ప్రజల ద్వేషాగ్నికి గురికాగా అవంత మంచిపనులు కాదని మాత్రం చెప్పుకోవడానికి ప్రయత్నించాయి.

ఆ మేరకు ఆ తేడాలను పరిగణనలోనికి తీసుకున్నా మూలంలో మార్పు వున్నదనుకునేందుకు ఆస్కారం లేదు. ఆచరణలో అరాచకానికి దిగజార్చిన అవగాహనతో ఏ గ్రూపులైనా ఎంతవరకు విడగొట్టుకొని బయటపడ్డాయనేది గీటురాయి. ఈ దశకు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Naxalism**

* * *